




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ **బంగారం** వైపుకు చూస్తే **ఏకం.**, **ఆభరణాల** వైపుకు చూస్తే **అనేకం.**

❖ బంగారం అనేది - నీ ఆమోదంతో **నిమిత్తం లేకుండా** ఉండే సత్యం.

ఆభరణం అనేది - నీ **ఆమోదంతో** ఉండే సత్యం.

❖ హారం పేరుతో నీవు **ధరించేది** బంగారాన్నే.

ప్రపంచం పేరుతో నీవు **అనుభవించేది** పరబ్రహ్మాన్నే.

❖ **బంగారం** తన లక్షణాలేవి వదులుకోకుండానే **నగగా** మారుతుంది.

అద్వైత **పరమాత్మ** తన అసలు స్వభావాన్ని వదలకనే, ద్వైత **ప్రపంచంగా** మారుతాడు.

❖ ఒక ఆభరణాన్ని **చూపించి** ఇదేమంటే 'ఉంగరం' అంటాడు,

**విచారించి** చూడు అంటే "బంగారం" అంటాడు.

నీవెవడవు అని **అడిగితే** 'బాబు' అంటాడు,

**విచారించి** చూడు అంటే "ఆత్మ" నని అంటాడు.

❖ కడియం గా **కాలికి** ఉన్నా, కిరీటంగా **తల పై** ఉన్నా

బంగారంగా రెండింటి విలువ **సమానం.**

ప్రపంచంలో అసమానతలు ఉంటాయి, బ్రహ్మంగా అంతా **సమానం.**

ఈ పరమ జ్ఞానం పొందేక....... తనలో ఏ **ఘర్షణ** ఉండదు.